క్లుప్తంగా

సాహస శిబిరానికి విద్యార్థి ఎంపిక



నవీన్ ప్రకాష్

షాద్‌నగర్: ఉత్తర భారతదేశంలో జరిగే జాతీయ సాహస శిబిరానికి షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థి ఎంపికైనట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రొఫెసర్ సామ రవీందర్‌రెడ్డి తెలిపారు. డిసెంబర్ నెలలో జరిగే సాహస శిబిరానికి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మూడవ సంవత్సరం చదువుతున్న నవీన్ ప్రకాష్ ఎంపికయ్యాడు. పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఈ శిక్షణకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ ప్రకాష్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల, అధ్యాపకులు అభినందించారు.

జీవాలకు టీకాలు తప్పనిసరి

పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి



గొర్రెలకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

షాబాద్: వ్యాధుల నుంచి మూగజీవాలను రక్షించుకోవాలని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని లక్ష్మరావుగూడ, సోలిపేట్, మాచన్‌పల్లి గ్రామాల్లో గొర్రెలకు, మేకలకు పారుడు వ్యాధి నిర్వహణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గ్రామాల్లో పారుడు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. జీవాలకు ఎటువంటి రోగాలు ప్రబలిన వెంటనే పశువైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రైతులు తదితరులున్నారు.

చేవెళ్ల ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శిగా నవీన్



నవీన్‌కు నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మద్దెల శ్రీనివాస్‌లు సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, డీవీఆర్, ఆగిరెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం దామరగిద్ద గ్రామానికి చెందిన పోతురాజు నవీన్‌ను ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి బలం పెరుగుతుందని గ్రామాల్లో ప్రజలు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని త తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వత్యిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీకి బలంగా మారాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, యాదయ్య, కృష్ణగౌడ్, యాదయ్య, మల్లేశ్, నర్సింలు తదితరులు ఉన్నారు.

బిల్డింగ్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

శంకర్‌పల్లి: బిల్డింగ్‌పై పనిచేస్తూ ఓ వ్యక్తి కింద పడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో ఆదివారం జరిగింది. వివరాల ఇలా ఉన్నాయి. పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న వైష్ణవి హైట్స్ అపార్ట్‌మెంట్‌లో నవాబ్‌పేట్ మండలం ఎల్లకొండ గ్రామానికి చెందిన జాకిర్(33) ప్లంబర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం ఉదయం పని చేసేందుకు గోవా కట్టెల పైకి ఎక్కాడు. ప్రమాదవశాత్తు గోవా కట్టెలపై నుంచి జారి పడటంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. జాకిర్‌కు భార్య ఫరిద్‌జబిలి, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు



కాలిపోయిన వస్తువులు

చేవెళ్ల: మండల పరిధిలోని పామెన గ్రామంలోని ఓ ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా.. మండలంలోని పామెన గ్రామానికి చెందిన అనంతయ్య ఇంట్లో ఆదివారం షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. గమనించిన కుటుంబ సభ్యులు అరుస్తూ బయటకు పరుగులు తీయడంతో గ్రామస్తులు అంతా వచ్చి మంటలార్పారు. ఇంట్లో ఉన్న వస్తువులన్నీ కాలిపోవడంతో కుటుంబసభ్యులు బోరున విలపించారు. ప్రమాదం విషయం తెలుసుకున్న చేవెళ్ల బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అక్కడికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

హ్యాట్రిక్ విజయం బీఆర్ఎస్‌దే

- సంక్షేమం, అభివృద్ధే గెలిపిస్తాయి
- ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి
- జోరుగా ఇంటింటా ప్రచారం



చేవెళ్ల: పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి

చేవెళ్ల: పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మూడోసారి అధికారం బీఆర్ఎస్ పార్టీదేనని హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అవుతారని చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలు అన్నారు. మండలంలోని బీఆర్ఆర్ ఫాంలో సోమవారం షాబాద్ మండలానికి చెందిన దేశమొళ్ల అంజనేయులు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. భవిష్యత్తు బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని గుర్తించి గ్రామాల్లోని ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీలోకి వస్తున్నారని అన్నారు. అందరు కష్టపడి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెంటారెడ్డి, షాబాద్ మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం: ఎంపీపీ

కొత్తూరు: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని స్వచ్ఛందంగా ఇతర నాయకులు పార్టీలో చేరుతున్నారని ఎంపీపీ రవీందర్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మల్లాపూర్, గూడూరు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన నాయకులు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మాజీ జెడ్పీవైస్ చైర్మన్ నవీన్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేసిన అభివృద్ధే ఆయనను తిరిగి గెలిపిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు అంజయ్య యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నవీన్‌రెడ్డి, సత్యనారాయణ, దేవేందర్‌యాదవ్, శ్రీనివాస్, మెండెకృష్ణ, వెంకట్‌రెడ్డి, రవీందర్, శ్రావన్ పాల్గొన్నారు.

రైతు పక్షపాతి కేసీఆర్: ఎమ్మెల్యే

కొందుర్గు: సీఎం కేసీఆర్ రైతులకు అనేక పథకాలు అమలు చేసి ఆదర్శంగా మారాడని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్, గుర్రంపల్లి, రావిర్యాల, వీరసముద్రం, కాస్లాబాద్, పీర్జాపూర్, ఎదిర, ముష్టిపల్లి, చింతకుంటతండా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు బతుకమ్మలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతుల కష్టాలు తెలిసిన వాడని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ పథకాలను అమలు చేశారని అన్నారు. 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సయ్యద్ హఫీజ్, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ స్వరూప, నాయకులు రాంబాల్ నాయక్, మంగులాల్ నాయక్, ముస్తాఫా, నర్సింలు పాల్గొన్నారు.



కొందుర్గు:కాస్లాబాద్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు

మొయినాబాద్‌రూరల్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మహిళా అధ్యక్షురాలు దారెడ్డి శోభావెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కేతిరెడ్డిపల్లి, తోల్‌కట్ట, నక్కలపల్లి, ఎత్‌మార్‌పల్లి, కాంచమోనిగూడ, చాకలిగూడ ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలకు సుస్థిరమైన పాలన అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చేసిందేమీ లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కాలె యాదయ్యను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చా

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణువర్ధన్‌రెడ్డి



మహిళలతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

కేశంపేట: ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని తనను గెలిపిస్తే సంపాదించుకున్న ఆస్తిలో సగం నిరుపేదలకు రాసిస్తానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఆది, సోమవారం మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ, తూర్పుగడ్డతండా, ఇప్పలపల్లి, దేవునిగుడితండా, పోమాల్‌పల్లి, కొండారెడ్డిపల్లి, పుట్టోనిగూడ, దత్తాయపల్లి, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే చాలా అభివృద్ధి కార్యక్రమాలను సొంత నిధులతో చేపట్టినట్లు తెలిపారు. రెండు వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించానని అన్నారు. నియోజకవర్గంలో 5వేల మంది విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం స్కాలర్‌షిప్‌ను అందిస్తానని చెప్పారు. సంవత్సరానికి ప్రతి మహిళకు ఒక్క సిలిండర్‌ను ఉచితంగా అందిస్తానని వివరించారు. సింహం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఆయా కార్యక్రమాల్లో పసుల నర్సింహయాదవ్, నరేందర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, పర్వతాలు, విఘ్నేష్, ఆనంద్ పాల్గొన్నారు.

పోటెత్తిన ఆలయాలు

మొయినాబాద్‌రూరల్: శివ నామస్మరణతో మండలంలోని శివాలయాలు మార్మోగాయి. అమావాస్య కార్తీక మాసం మొదలు కావడంతో సోమవారం మండలంలోని సంగమేశ్వర దేవాలయం, స్వామి నారాయణ గురుకుల్ లోటస్ టెంపుల్ భక్తులతో కిటకిటలాడాయి. కనకమామిడి సంగమేశ్వర స్వామి దేవాలయంలో శివలింగానికి లింగాభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. విచ్చేసిన భక్తులకు వనభోజనాలు ఏర్పాటు చేశారు. హిమాయత్‌నగర్ చౌరస్తాలో గల స్వామి నారాయణ గురుకుల్ లోటస్ టెంపుల్ శివాలయంలో భక్తుల సందడి నెలకొంది. చిలుకూరు బాలాజీకి వెళ్లిన భక్తులందరు సమీపంలోని లోటస్ టెంపుల్‌కు రావడంతో భక్తుల తాకిడి పెరిగి సందడి నెలకొంది.



స్వామి నారాయణ గురుకుల్ లోటస్ టెంపుల్‌లో భక్తుల సందడి

ముగిసిన నామినేషన్ల పరిశీలన

- షాద్‌నగర్‌లో మూడు , చేవెళ్లలో నాలుగు నామినేషన్ల తిరస్కరణ
- ఎన్నికల పరిశీలకులు చంద్రకాంత్

చేవెళ్ల: ఎన్నికల నామినేషన్ల పరిశీలనలో భాగంగా చేవెళ్ల అసెంబ్లీ స్థానానికి వచ్చిన నామినేషన్లలో 4 నామినేషన్లను తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు. ఈ ప్రక్రియను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శిల్పశర్మ పరిశీలించారు. మొత్తం 19 మంది అభ్యర్థులు వేసిన నామినేషన్‌ల్లో స్క్రూట్నీలో నాలుగురి అభ్యర్థుల నామినేషన్‌లు సక్రమంగా లేకపోవడంతో తిరస్కరణకు గురైనట్లు తెలిపారు. రతనయ్య, రవీందర్, మద్దెల నర్సింలు, పామెన అమృతలకు సంబంధించిన నామినేషన్‌లుగా తెలిపారు. ప్రస్తుతం బరిలో 15 మంది అభ్యర్థులు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కృష్ణయ్య, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో మూడు తిరస్కరణ

షాద్‌నగర్: అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల పరిశీలన ఘట్టం సోమవారం ముగిసింది. మొత్తం 24 మంది అభ్యర్థులు 48 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. చివరి రోజే 24 మంది అభ్యర్థులు 27 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అయితే, సోమవారం ఎన్నికల పరిశీలకులు చంద్రకాంత్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట మాధవరావు ఆధ్వర్యంలో నామినేషన్ల పత్రాలను పరిశీలించారు. వీరిలో ముగ్గురి నామినేషన్లను తిరస్కరించినట్లు ఎన్నికల పరిశీలకులు చంద్రకాంత్ తెలిపారు. యుగ తులసీ పార్టీ అభ్యర్థి పులిజాల నవీన్, బీఎస్పీ అభ్యర్థి రాము, స్వతంత్ర అభ్యర్థిరవీందర్ నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు.

ఫిర్యాదులు స్వీకరిస్తాం
ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శిల్పశర్మ

ఎన్నికల నేపథ్యంలో ఫిర్యాదులు స్వీకరిస్తామని ఎన్నికల పరిశీలకులు చంద్రకాంత్ తెలిపారు. ఈ నెల 16 నుండి 29వ తేదీ వరకు స్థానిక ఆర్‌డీఓ కార్యాలయంలో అందుబాటులో ఉంటామని, ఉదయం 10.30 నుండి 11.30 వరకు ప్రజలు అందించే ఎన్నికల ఫిర్యాదులను స్వీకరిస్తామని తెలిపారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి



శేరిగూడలో ప్రచారం నిర్వహిస్తున్న కేఎస్ రత్నం, నాయకులు



బీజేపీలో చేరుతున్న ఇతర పార్టీల నేతలు

షాబాద్: కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని బీజేపీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం అన్నారు. సోమవారం మండల పరిధిలోని సంకెపల్లిగూడ, శేరిగూడ, ముద్దెంగూడ, కొమరబండ, బొబ్బిలిగామ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్వకుంట్ల పాలన నుంచి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కల్పించాలని, సీఎం కేసీఆర్ మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కేసీఆర్, కాలె యాదయ్య కుటుంబ పాలనకు చరమగీతం పాడాలన్నారు. కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో పథకాలు అమలవుతున్నాయన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. చేవెళ్ల గడ్డపై కాషాయ జెండాలను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్, సీనియర్ నాయకులు జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, క్యామ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, నాయకులు మాణెయ్య, మహేశ్, కూతురు మహేందర్, శ్రీశైలం తదితరులున్నారు.

బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి

కొందుర్గు: షాద్‌నగర్‌లో ఇప్పటివరకు అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని, బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భూపాలచారి కోరారు. ప్రచారంలో భాగంగా బీజేపీ నాయకులు సోమవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని లచ్చంపేట, తుమ్మలపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అవినీతి రహిత పాలనను తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు కుర్మయ్య, నాయకులు సురేష్, రాజు, హరీశ్, సాయిరాం, లింగం, ప్రకాష్, వెంకటేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

యాదయ్యది కుటుంబపాలన

మొయినాబాద్: చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే యాదయ్య కుటుంబ పాలన సాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కేఎస్ రత్నం ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మొయినాబాద్ మండల పరిధిలోని పెద్దమంగళారం, మేడిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఓటర్లను కలిసి బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే యాదయ్య ఇంట్లో నలుగురు పదవులు అనుభవిస్తున్నారన్నారు. పైరవీలు, అక్రమాలకు పాల్పడుతూ అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే, సోమవారం మండల పరిధిలోని మోత్కుపల్లి, రెడ్డిపల్లి, మొయినాబాద్ తదితర గ్రామాల్లో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్, కౌన్సిల్ మెంబర్ సన్‌వెల్లి ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, పద్మనాభం, నర్సింహ్మరెడ్డి, మాజీ సర్పంచ్ రత్నం, నాయకులు రాజమల్లేష్, నీలకంఠం, హన్మంత్‌యాదవ్ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

కాంగ్రెస్ పార్టీ మాట తప్పదు

- సభలు,రోడ్డు షోలతో జోరుగా ప్రచారం
- అధికారం కాంగ్రెస్‌దే
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శంకర్



ప్రచారంలో నృత్యాలు చేస్తున్న మహిళలు



షాబాద్: పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మధుసూదన్‌రెడ్డి



మొయినాబాద్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న భీంభరత్



షాబాద్: మద్దూరులో ప్రచారం చేస్తున్న భీంభరత్ సతీమణి జ్యోతి

కొత్తూరు: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరహాలో పాలన అందిస్తామని ఆ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం మండలంలోని సిద్ధాపూర్, ఎస్‌బీపల్లి, కొడిచర్ల, ఖాజీగూడ తండా, ఇన్ముల్‌నర్వ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డితో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలు, రోడ్‌షోలో వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మోసాలు చేసే పార్టీగా గుర్తింపు పొందిందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీల అమల్లో విఫలమయ్యారని విమర్శించారు. ప్రచారానికి వచ్చే బీఆర్ఎస్ నేతలను నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, నాయకులు హరినాథ్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, ప్రభాకర్, శేఖర్‌రెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి

షాబాద్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని హైతాబాద్ మాజీ సర్పంచ్ సబితారెడ్డి ముఖ్య అనుచరుడు ఖాజామియాపటేల్, ఆకుల కృష్ణలు తమ అనుచరులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా శ్రేయస్సు కాంగ్రెస్‌తోనే సాధ్యమని, పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆర్.శేఖర్, జనార్దన్‌రెడ్డి, ఉపసర్పంచ్ చంద్రారెడ్డి, నాయకులు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సహంగీర్, మహ్మద్ బురాన్, గౌస్‌పాషా, చారి, చంద్రయ్య, నర్సింహులు, యాదయ్య, శ్రీరాములు, రవి, భాస్కర్‌చారి, గ్రామస్తులు తదితరులున్నారు.

ఇంటింటా ప్రచారం

షాబాద్: ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు పార్టీల నాయకులు వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. తమదైనా శైలిలో ప్రచారం చేస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. సోమవారం మండల పరిధిలోని మద్దూరు రాంసిగ్ తండాలో ప్రచారం నిర్వహించిన పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ నరేందర్‌రెడ్డి తండాలో కుట్టు మిషన్ కుడుతున్న మహిళను ఓటు అడిగారు.

మాట తప్పని పార్టీ

షాబాద్: కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎన్. రాంరెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి జ్యోతి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సోలీపేట్, మద్దూరు, చందనవెల్లి, రుద్రారం, పోతుగల్, పోలారం, గోపిగడ్డ గ్రామాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తోందని తెలిపారు. పార్టీ అధికారంలోకి రాగానే పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.లక్ష సాయంతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు ఒకే విడతలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అవినీతి, నియంతత్వ దోపిడీ పాలన చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ రైతాంగం, నిరుద్యోగులు, కార్మికులను మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణలో ప్రాజెక్టుల పేరుతో సీఎం కేసీఆర్ భారీ అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, జయమ్మ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి, జనార్ధన్‌రెడ్డి రవీందర్‌నాయక్, రాహుల్‌గుప్తా, తదితరులున్నారు.

చేరికల జోరు

మొయినాబాద్: మండల పరిధిలోని కనకమామిడి, సజ్జన్‌పల్లి గ్రామాలకు చెందిన నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరినవారిలో కనకమామిడికి చెందిన పాపయ్యగారి చంద్రారెడ్డి, కవిత, పట్లోళ్ల విక్రంరెడ్డి, సజ్జన్‌పల్లికి చెందిన యువకులు నిఖిల్, రాహుల్, అఖిల్, సాయి ఉన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మండల పార్టీ అధ్యక్షుడు మాణయ్య తదితరులు పాల్గొన్నారు.

కుటుంబపాలనకు కాలం చెల్లింది

చేవెళ్ల: చేవెళ్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుల కుటుంబపాలనకు కాలం చెల్లిందని బీఆర్ఎస్ పార్టీలోని నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. మండలంలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌పార్టీలో చేరారారు. అలాగే మల్లారెడ్డిగూడ గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరికి పామెన భీంభరత్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆటో డ్రైవర్‌పై దాడి

సెల్‌ఫోన్, నగదుతో పరారీ

శంకర్‌పల్లి: ఆటో డ్రైవర్‌ను కొట్టి అతని వద్ద ఉన్న నగదు, సెల్‌ఫోన్‌ను ఎత్తుకెళ్లిన ఘటన మోకిల పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు వివరాలు ఇలా ఉన్నాయి. పటాన్‌చెరువు మండలం ఇస్నాపూర్‌కు చెందిన షేక్ మోయినుద్దీన్ శనివారం రాత్రి 9.30 పటాన్‌చెరువు బస్టాండ్ వద్ద ఆటోను నిలుపుకొని ఉన్నాడు. గుర్తు తెలియని వ్యక్తి, ఓ మహిళ చిన్న పాపను ఎత్తుకొని వచ్చి కొల్లూరు కు వెళ్లాలని చెప్పారు. కిరాయి రూ. 1500లకు మాట్లాడుకుని బయలుదేరారు. ఆటోడ్రైవర్‌కు దారి తెలియక పోవడంతో శంకర్‌పల్లి మీదుగా మండలంలోని టంగటూరు గ్రామ శివారుల్లోకి వెళ్లాగానే పొదల వద్ద ఆటోను నిలిపి ఆటోడ్రైవర్‌ను ఇద్ద రు కలిసి కొట్టి అతని వద్ద ఉన్న రూ. 11వేల నగ దు, సెల్‌ఫోన్‌ను లాక్కెళ్లారు. దీంతో బాధితుడి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపారు.



మొయినాబాద్‌రూరల్: టపాసులు కాలుస్తున్న చిన్నారులు




షాబాద్‌లో టపాసులు పేల్చుతున్న ప్రజలు

ఘనంగా దీపావళి

దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఇళ్లు, దుకాణాలకు విద్యుత్ దీపాల అలంకరించుకున్నారు. కుటుంబ సమేతంగా లక్ష్మీపూజ నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వీట్లు పంచుకొని ఒక్కరికొక్కరు. శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అనంతరం చిన్నా పెద్దా తేడా లేకుండా టపాసులు పేల్చుతూ ఆనందంగా గడిపారు.



టపాకాయలు కాలుస్తున్న చిన్నారులు



మొయినాబాద్‌లో..